# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



రిపోర్టర్లు కావలెను

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి: 01 | సంచిక: 298 | హైదరాబాద్ | సోమవారం | 14-04-2025 | పేజీలు: 08 | వెల 4/-


## వనజీవి రామయ్యకు

ప్రభుత్వ లాంఛనాలతో ముగిసిన అంత్యక్రియలు

# కన్నీటి వీడ్కోలు



**హైదరాబాద్ ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):**

పద్మశ్రీ వనజీవి రామయ్య అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో ముగిశాయి. ఖమ్మం రూరల్ మండలం లోని రెడ్డిపల్లి గ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మంజిల్లా కలెక్టర్ కె.శ్రీనివాస్ రెడ్డి, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనజీవి రామయ్య అంతిమ యాత్రకు పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చారు. చివరిసారిగా వనజీవి భౌతికకాయాన్ని సందర్శించి కన్నీటి వీడ్కోలు పలికారు. రామయ్య పాడెను కుటుంబ సభ్యులతో కలిసి ఖమ్మం రూరల్ తహశీల్దార్ ఈ రాంప్రసాద్, మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి మోశారు. అనంతరం రెడ్డిపల్లి స్మశాన వాటికలో రామయ్య అంతక్రియలు నిర్వహించారు.



## నేటి నుంచి

# భూభారతి

సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

నిర్వహణ ఆ సంస్థకు అప్పగించాలి

సచివాలయంలో సమీక్షా సమావేశం



2

## మోడీ బియ్యం వద్దని లేఖ రాసే

# దమ్ముందా..?

రేషన్ షాపుల్లో ఇచ్చేవి మోడీ బియ్యమే..

సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ సవాల్






2

## కోహ్లీ

# కుమ్మేశాడు

- ఆర్సీబీ ఖాతాలో నాలుగో విజయం
- 8 వికెట్ల తేడాతో భారీ విక్టరీ
- 33 బంతుల్లో సాల్ట్ 65 పరుగులు
- 45 బంతుల్లో కోహ్లీ 62
- వందో హాఫ్ సెంచరీ చేసిన విరాట్



2

## శ్రీధర్‌బాబు.. మాట మార్చొద్దు

- బ్యాంక్ నుంచి అప్పు తేలేదా..?
- రూ. 170 కోట్ల కమీషన్ ఎందుకిచ్చారు
- దీనిపై సీఎం ఎందుకు స్పందించట్లేదు
- బీఆర్ఎస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే..
- రుణ మధ్యవర్తి ఎవరో చెప్పాలి
- ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం



2

## ఎట్టి పరిస్థితుల్లో క్షమాపణలు చెప్పను

- నోటీసులు ఇవ్వడంపై ఉన్న శ్రద్ధ
- అభ్యర్థులకు జవాబివ్వడంలో చూపాలి
- టీజీపీఎస్సీపై నేను కూడా
- పరువు నష్టం దావా వేయబోతున్నా
- బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి



2

## నేటి నుంచి ఎస్సీ వర్గీకరణ

# చట్టం అమలు

### అంబేద్కర్ జయంతి నాడు జీఓ విడుదల

ఎస్సీ సబ్-కమిటీ డిమాండ్‌ను నెరవేర్చిన కాంగ్రెస్

చట్టం విధివిధానాలను వివరించే జీవోను నేడు జారీ చేస్తాం

రిజర్వేషన్లను పెంపును పరిశీలిస్తున్నాం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



2

## వక్ఫ్ చట్టం పేరుతో హింసను ప్రేరేపిస్తున్నారు..

లక్నోలో సీఎం యోగి

తీవ్ర విమర్శలు

ముర్షిదాబాద్ హత్యలను ప్రస్తావించిన సీఎం యోగి

వక్ఫ్ భూములు పేదలకు ఉపయోగపడతాయని యోగి ఆదిత్యనాథ్



2

## కేసీఆర్‌పై కోపంతో

అంబేద్కర్‌ను అవమానించొద్దు..

125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం నివాళులర్పించాలి

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్



2

# బ్రిటిష్ నియంతృత్వాన్ని తలపిస్తున్న మోడీ పాలన

- ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.
- ప్రజా ఉద్యమాలతోనే రాజ్యాంగ పరిరక్షణ
- జలియన్ వాలా బాగ్ అమరవీరులను స్మరిస్తూ నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ దినం



**నర్సంపేట,ఏప్రిల్ 13 (ప్రజాక్షేత్రం):**కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బ్రిటిషు పాలకుల పాలనను మైమరిపిస్తుందని జనరల్ డయ్యర్ తరహాలో నియంత్రత్వాన్ని ప్రదర్శిస్తుందని భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజా ఉద్యమాలతోనే కాపాడుకోగలమని ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఆదివారం రోజు కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ సిసిసి పిలుపులో భాగంగా ఎంసీపీఐ యు వరంగల్ నగర కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్లో జలియన్వాలాబాగ్ అమర వీరులను స్మరించుకుంటూ స్మారక స్తూప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి పూనుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ 1919 ఏప్రిల్ 13వ తేదీన రౌలత్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ మరియు దేశ స్వాతంత్రోద్యమ కార్యకర్తలు సైపుద్దీన్ స్విచ్లు మరియు సత్యపాల్ అరెస్టును నిరసిస్తూ నాటి బ్రిటిష్ ఇండియా పంజాబ్ లోని అమృత్సర్లో జలియన్వాలాబాగ్ పార్కులో పంజాబు ప్రజల నూతన సంవత్సరం సందర్భంగా అంటే బైషాఖి ఉత్సవాల సందర్భంగా జలియన్ వాలా బాగ్ పార్క్ లో సమావేశమైన ప్రజలపై నాటి బ్రిగేడియర్ జనరల్ డయ్యర్ బ్రిటిష్ ఇండియన్ ఆర్మీకి చెందిన గుర్కా మరియు సిక్కు పదాతి దళ రెజిమెంట్లతో ప్రజలను చుట్టుముట్టిన డయ్యర్ సైన్యం నిరాయుదులైన ప్రజలపై విచ్చలవిడిగా తమ దగ్గర ఉన్న మందు గుండు సామాగ్రి పూర్తి అయ్యేంతవరకు కాల్పులు జరిపించాడని పార్క్ లో ఉన్న బావిలో ఆత్మరక్షణకు ప్రజలు దూకి మరియు కాల్పుల్లో వందలాది మంది ప్రజలు మరణించినట్టు దాదాపు 1200మందికి పైగా గాయపడ్డారని వారి పోరాట స్ఫూర్తి ఎంతో చిరస్మరణీయమన్నారు. అలాంటి నియంతృత్వ పద్ధతులకు మద్దతుగా నేటి బిజెపి మోడీ పాలకులు అనుసరిస్తున్న ఫాసిస్టు పోకడలను వ్యతిరేకిస్తూ దేశ భక్తియుత కార్పోరేట్ వ్యతిరేక నియంతృత్వ వ్యతిరేక ప్రజాస్వామ్య పరిరక్షణ భారత రాజ్యాంగ రక్షణకై స్వేచ్ఛ సమానత్వాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. మత విశ్వాసాలు ఆచారాలు ప్రాంతాల పేరుతో రాజకీయాలు చేసి ప్రజల అవసరాలను విస్మరించే మోడీ ప్రభుత్వానికి తగిన విధమైన ప్రజా ఉద్యమాలతో బుద్ధి చెప్పాలని కోరారు. పాలకుల వినాశనకర విధానాల పట్ల ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్,నగర నాయకులు ఐతం నాగేష్,అప్పనపురి నర్సయ్య రాయినేని ఐలయ్య, శ్రీనివాస్ నలివెల రవి తదితరులు పాల్గొన్నారు.

# వనజీవి రామయ్య మృతి చాలా దురదృష్టకరం, బాధాకరం

**మంత్రి పొంగులేటి**

**ఖమ్మం,ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):**ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి రెడ్డిపల్లిలో తెలంగాణ రెవెన్యూ,గృహనిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పద్మశ్రీ గ్రహీత వనజీవి రామయ్య పార్వతి ఉదయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనజీవి రామయ్య మనకు కనిపించనంతగా దూరం అయ్యారు.. ప్రభుత్వ పక్షాన,నా పక్షాన వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూన్న మనిషి జీవించినంత కాలం ఎం సాధించుకున్నారు అనేది ఆలోచన చేయాలి. రామయ్య చెట్లను పెంచే కార్యక్రమంలో ఆర్థికంగా ఒడిదుడుకులు ఉన్న కోటి మొక్కలు పైగా నాటారు. మొక్కలు ఎలా పెంచాలి అని మొక్కలతో వచ్చే లాభాలు ప్రజలకు వివరిస్తూ అనేక ప్రాంతాల్లో ఆయన మొక్కలు నాటారు.. వనజీవి రామయ్యకు చిరకాల కోరికలు ఉన్నాయని కుటుంబ సభ్యులు చెప్పారు. వాటన్నింటినీ సాధ్యాసాధ్యాలు పరిశీలించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి వాటిని నెరవేర్చడానికి చర్యలు తీసుకుంటాము అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



# కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే అన్ని గ్రామాల్లో ప్రారంభించాలి


**తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము**

**జమ్మికుంట,ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):**జమ్మికుంటమండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చేల్పూరి రాము ఒక ప్రకటనలో తెలిపారు.ఈరోజు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో రాము మాట్లాడుతూ కోతలు ప్రారంభించి 15 రోజులు కావస్తున్న ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం వలన రైతులు వ్యవసాయ మార్కెట్ కు తీసుకువస్తే ఇక్కడ కనీస మౌలిక వసతులు లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని పండించిన పంట ఊర్లలో స్థలాలు లేకపోవడం వలన దళారులు కొనుగోలు చేయడం వలన రైతులు నష్టపోవడం జరుగుతుందని అదేవిధంగా ప్రతి కొనుగోలు సెంటర్లలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన త్రాగునీరు, టెంట్లు ఏర్పాటు చెయ్యాలి మరియు వర్షాలు పడే అవకాశాలు ఉంటాయి కనుక ముందు జాగ్రత్తగా రైతులకు తార్ పిన్ పరదాలు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని అలాగే ప్రభుత్వం రైతాంగానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సన్న వడ్లకు, దొడ్డు వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.



# హుజరాబాద్ లో మాజీ స్పీకర్ శ్రీపాదరావు 26వ వర్ధంతి కార్యక్రమం

**జమ్మికుంట,ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):**హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు హుజురాబాద్ పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హుజురాబాద్ పార్టీ ఆఫీసులో మాజీ స్పీకర్ దిగవంత నేత దుద్దిళ్ళ శ్రీపాదరావుకి గణమైన నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ కుమార్,పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, మండల మహిళా అధ్యక్షురాలు పుల్ల రాధ హనుమాన్,దేవస్థాన కమిటీ చైర్మన్ కొలిపాక శంకర్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఇంచార్జి వినోద్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి మిడిదొడ్డి రాజు,మైనారిటీ నాయకులు యండి ఇమ్రాన్, యండి అఫ్సర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రావు,కుమార స్వామి,ఉప్పు శ్రీనివాస్,ఉమాపతి రావు, కడారి తిరుమల,ఎర్ర కుమార్, గడ్డం రాఘవేంద్ర,గంటా కిరణ్ రెడ్డి,నర్సింగ్ యూత్ కాంగ్రెస్ నాయకులు మేకల రాజు, కుమార్ మండ సాయి ఉడుత ప్రణయ్,యండి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



# కోరం పుల్లయ్య వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్.



**ఖమ్మం,ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):**ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి కోరంపుల్లయ్య సంవత్సరీకం సందర్భంగా జరిగిన వర్ధంతి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను పరామర్శించారు.ఈ సందర్భంగా వారు అక్కడకు చేరుకున్న కార్యకర్తలతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు చేపట్టడం జరిగిందని,ముఖ్యంగా మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీల పథకా లను అమలు చేయడం,ఇంకా సన్న బియ్యం పంపిణీ ,రేషన్ కార్డుల జారీ,భూభారతి పోర్టల్, ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడం,కొత్త కొత్త సాఫ్ట్ వేర్ కంపెనీలను తెలంగాణకు రప్పించడం అలాంటి కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టిందని, తెలంగాణ రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ప్రజల యొక్క సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని,ఈ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రచారం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని,గతంలో రాష్ట్రాన్ని లూటీ చేసిన నాయకులు దొంగే దొంగ అన్న విధముగా మాట్లాడుతూ ఉన్నారని,దీన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఫతే మహమ్మద్,కోరం సురేందర్, కోరం లక్ష్మి,సాంబమూర్తి, బత్తుల వీరబాబు,చిట్టిబాబు, భూ క్య రాంబాబు అంబటిపూడి సత్యం, డానియేలు,బానోత్ నరసింహ నాయక్,మేకపోతుల మహేష్ గుగులోతు చింటూ,జానీ,ఓర రవి మండల రాము ఆలోత్ మోహన్ ఆలోత్ శివ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రారంభించిన ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందే బోయిన వెంకటేష్ యాదవ్**

**ఎర్రవల్లి,ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):**డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఏఐసీసీ కార్యదర్శి చతిస్గడ్ ఇన్చార్జి,అలంపూర్ మాజీ శాసనసభ్యులు ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జోగులాంబ గద్వాల జిల్లా,ఎర్రవల్లి మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామం లో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందెబోయిన్ వెంకటేష్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్వింటాలకి రూ.2,320 మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.రైతులకు రుణమాఫీ,ఉచిత కరెంటు,సబ్సిడీ పనిముట్లు,ఆత్మీయ భరోసా,రైతు భరోసా రైతాంగం పంటలు పండించడానికి నాంది పలికిందే కాంగ్రెస్ పార్టీ. ప్రాజెక్టులకు పునాదులు వేసిందే కాంగ్రెస్ పార్టీ. రైతులకు రుణమాఫీ,ఉచిత కరెంటు,సబ్సిడీ పనిముట్లు,ఆత్మీయ భరోసా,రైతు భరోసా రైతాంగం పంటలు పండించడానికి నాంది పలికిందే కాంగ్రెస్ పార్టీ. ప్రాజెక్టులకు పునాదులు వేసిందే కాంగ్రెస్ పార్టీ. రైతులకు మరెన్నో సంక్షేమ పథకాలు అమలు పరచడానికి ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అలంపూర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మనంద రెడ్డి,మద్దిలేటి యాదవ్,ఉమాపతి నాయుడు,నరసింహ రెడ్డి,వెంకటన్న,లక్ష్మన్న, సాంబశివుడు,ఐకెపి సభ్యులు,మహిళా సంఘం సభ్యులు,సంబంధిత అధికారులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమస్యలపై చర్చించిన కాంగ్రెస్ నాయకులు

**నిజామాబాద్,ఏప్రిల్13 (ప్రజాక్షేత్రం):**ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆదివారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమస్యలపై తెలంగాణ పిసిసి ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ మంత్రి జూపల్లి కృష్ణారావు జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ పిఎసి కన్వర్ షబ్బీర్ అలీ వారితో సమావేశమై జిల్లా యొక్క ప్రధాన సమస్యలను గురించి వారితో చర్చించి గ్రామాలను అభివృద్ధి పరచాలని వినయ్ రెడ్డి కోరారు.సోమవారం జిల్లా పర్యటనకు రానున్న ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు తగు ఏర్పాట్లు చేయనున్న వినయ్ రెడ్డి.



# బిఆర్ఎస్ పార్టీ పాదయాత్రను జయప్రదం చేయాలి



**వలిగొండ,ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ పట్టణ కేంద్రం దేవిశ్రీ ఫంక్షన్ హాల్ లో వలిగొండ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి,డాక్టర్ వల్లమల్ల కృష్ణ,విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బురుగు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ స్థాపించి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25 వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా వరంగల్ లో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం కావాలని శ్రీ మత్స్యగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వేములకొండ నుండి యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వరకు బి.ఆర్.ఎస్.వి,బిఆర్ఎస్ వై, బి ఆర్ ఎస్ పార్టీ సంయుక్త పాదయాత్ర నిర్వహిస్తున్నమని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి,భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొంటారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు పైళ్ల రాజా వర్ధన్ రెడ్డి,జిల్లా నాయకులు మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్,మాజీ మత్స్యగిరిగుట్టచైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి, పడమటి మమత,సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి,పలుసం రమేష్ గౌడ్ పిఎసిఎస్ డైరెక్టర్ కొమురెల్లి సంజీవరెడ్డి,పట్టణ అధ్యక్షులు మహమ్మద్ అఫ్రోజ్, భువనగిరి నియోజకవర్గ యూత్ విభాగం అధ్యక్షులు గూడూరు శేఖర్ రెడ్డి, బోడిగె లింగస్వామి, ఐటిపాముల ప్రభాకర్,ఆకుల వెంకన్న,కుడితలనాగరాజు, పో సత్యనారాయణ,కాశమల్ల శేఖర్,బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవులపల్లి రమేశ్ కు సాహిత్య శిల్పి బిరుదు ప్రధానం

**సిద్దిపేట, ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):**హైదరాబాద్ త్యాగరాయ గాన సభ చిక్కడపల్లిలో రామదాసు సాహితీ కళా సేవా సంస్థ వారి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా, సాహిత్య సేవలందిస్తున్నందుకు గాను, రామదాసు సాహితీ కళాసేవ సంస్థ వారు, విశిష్ట అతిథి తేజావత్ రామదాసు, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ, ముఖ్య అతిథి, డా.రాజగోపాల్, డా,రాధా కుసుమ, డా.దూత రామకోటేశ్వరరావు చేతుల మీదుగా నంగునూరు మండల కేంద్రానికి చెందిన, కవి రచయిత దేవులపల్లి రమేశ్ ను సాహిత్య శిల్పి బిరుదుతో ఘనంగా సన్మానించారు. రచయిత దేవులపల్లి రమేష్ మాట్లాడుతూ.. నా సేవలను గుర్తించి సాహిత్య శిల్పి బిరుదు ఇచ్చినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని మన తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం మన అందరి మీద ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కవులు రామకృష్ణ చంద్రమౌళి, రవీంద్రబాబు ఆరవ,మేటూరి నారాయణరావు, భీమ శ్రీనివాసరావు, కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం గూర్చి ప్రయాణికులతో చర్చించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 13 (ప్రజాక్షేత్రం):**శాసన సభ్యులు ఏలూరు నుంచి జంగారెడ్డిగూడెం వెళ్తూ మార్గ మధ్యలో ఆడమిల్లి లో జంగారెడ్డిగూడెం వైపు వెళ్తున్న ఏపీఎస్ఆర్ టి సి బస్సు లో కామవరపుకోట బస్టాండ్ వరకు ప్రయాణం చేస్తూ ప్రయాణికులతో చిట్ చాట్ చేస్తూ కూటమి ప్రభుత్వం పనితీరు గురించి ,ఎమ్మెల్యే గా ఆయన పనితీరు గురించి అడిగి తెల్సుకున్నారు ఎమ్మెల్యే రోషన్ కుమార్. అందరూ ఇది మంచి ప్రభుత్వం ఇది మన ప్రభుత్వం అని కితాబు ఇచ్చారు, ఎమ్మెల్యే గా మీ పనితీరు శభాష్ అని అందరూ మెచ్చుకున్నారు, ఏదైనా సమస్య ఉంటే ఆఫీస్ కి ఎప్పుడైనా వచ్చి నన్ను కలవచ్చు అని తెలియజేసారు.



# మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గా నియమితులైన లోడే రఘు బిచ్యా నాయక్ కి గజ మాలతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నారాయణపురం,ఏప్రిల్ 13 (ప్రజాక్షేత్రం):**చండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమితులై ప్రమాణ స్వీకారం చేసిన నారాయణపురం మండలం జనగాం గ్రామం చెందినన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లోడే రఘు మెగావత్ బిచ్యా నాయక్ కి భారీ గజ మాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,మాజీ ఎంపిటిసి సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదయ్య,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం మల్లయ్య ,ఎర్ర లక్ష్మయ్య,గొందిగళ్ళ యాదయ్య, తొలుపూరి యాదగిరి,శనిగల సైదులు, మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,మంచాల దశరథ,నాతి నరేష్ గౌడ్,మండల యువజన కాంగ్రెస్ నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్,భైకానీ కృష్ణ,జక్కల మల్లేష్,బొంగు నవీన్,అన్నమోని శివ,భువనగిరి ఫేరోజ్ భాయ్,భిక్షం,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం



**జమ్మికుంట,ఏప్రిల్ 13 (ప్రజాక్షేత్రం):**జమ్మికుంట మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన దొంతునూరి ఓదెలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మృతుని కుటుంబాన్ని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఆదివారం రోజున పరామర్శించి మృతుని కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి 50 కిలోలు బియ్యాన్ని అందజేశారు. మృతుని కుటుంబానికి తను అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసనిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాడి కిషన్ రావు నాగారం, వావిలాల కాంగ్రెస్ కమిటీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర కుమార్,వానరాశి జాన్ నాగారం గ్రామ ఉప సర్పంచ్ ప్రతాప్,నాగారం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర సాయిరాం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి సదానందం గణేష్ జస్వంత్ విగ్నేష్ రాకేష్ కట్ట శ్రీను దొంతునూరి కుమార్ దొంతునూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహేతర సంబంధం..తో భర్తను హత్య చేసేందుకు కుట్ర...

- హత్య చేయించేందుకు 20 లక్షల సుపారీ...అడ్వాన్స్ గా 5 లక్షలు...
- 5 గురు నిందుతులు అరెస్ట్ ..రిమాండ్ కు తరలింపు...
- ఆయుధాలు, 90 వేల నగదు, 5 cell Phone's Creta TS 04 EH 5679 కారు స్వాధీనం....

**ఖమ్మం,ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):**



ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం సువర్ణపూరం గ్రామానికి చెందిన తొట దర్మ అనే వ్యక్తి భార్యతో అదే గ్రామానికి చెందిన కొండూరి రామంజనేయులు @రాము అనే వ్యక్తి కి మధ్య వివాహేతర సంబంధం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో భర్త దర్మకు ఈ అక్రమ సంబంధం విషయం తెలిసి భార్యాభర్తల మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి.

ఎలాగైనా ప్రియురాలి భర్త అడ్డు తొలగించి అక్రమ సంబంధం కొనసాగించాలని హత్య కు ప్రణాళిక రచించిన A1 నిందుతుడు కొండూరి రామంజనేయులు ముందుగా ఖమ్మం రూరల్ మండలం బారుగూడెం గ్రామానికి చెందిన A2) దంతాల వెంకట నారాయణ @ రాము అనే వ్యక్తి దర్మ ను హత్య చేయాలనే విషయాన్ని వివరించాడు. దాంతో వెంకట్ తన స్నేహితుడైన రౌడీ షిటర్ అయిన A3) పగాడాల విజయ్ కుమార్ @ చంటి'ని A1 నిందుతుడు కు పరిచయం చేశాడు.

హత్య కు 20 లక్షల రూపాయలు సుపారీ గా ఒప్పుకున్నారు. అడ్వాన్స్ గా 5 లక్షలు తీసుకొన్నారు. పథకం ప్రకారం గత నెల 12 న (మార్చి 12) శశి డాబా దంసాలపురం వద్ద తోట దర్మ ను కిడ్నాప్ చేసిన నిందుతులు పలు నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి A1 నిందుతుడు కు వీడియో కాల్ ద్వారా దర్మ ను చూపించి నిర్ధారించుకున్నారు. హత్య చేస్తామని మరికొంత డబ్బు చెల్లించాలని రాము ను నిందుతులు అడిగారు. కాల్ కట్ చేసిన రాము పలుమార్లు కాల్ చేసిన స్పందించలేదు... దింతో విసుగు చెందిన నిందుతులు బంధించిన దర్మ ను బెదిరించి ఫోన్ పే ద్వారా లక్ష యాభై వేల రూపాయల నగదు, బంగారు గొలుసు తీసుకొని వదిలి పెట్టి వెళిపోయారు.

బాధితుడు దర్మ తనకు ప్రాణహాని వుందని ఏప్రియల్ 11 న ఇచ్చిన ఫిర్యాదుతొ కేసు నమోదు చేసి టౌన్ ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో విచారణ జరిపిన ఖానాపురం హవేలీ పోలీసులు ఆదివారం నగరంలోని చెరుకూరి మామిడి తోటలో సమావేశం అయినట్లు అందిన విశ్వసనీయ సమాచారంతొ నిందుతులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. నిందుతుల నుండి 1) రెండు కత్తులు, 2) ఎయిర్ గన్, 3) 90 వేల నగదు, 4) సెల్ ఫోన్లు, 5) కారు TS 04 EH 5679 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

**అరెస్ట్ అయిన నిందుతులు.**

A1) Konduri Ramanjaneyulu @Ramu 34yrs, Owner cum Proclain operator R/o Suvarnapuram village of Mudigonda Mandal

A2) Danthala Venkata Narayana @ Venkat, 31yrs, Car driver R/o Barugudem village of Khammam Rural Mandal

A3) Pagadala Vijay Kumar @ Chanti, 30yrs, Motor cycle mechanic R/o Road No.6 Agraharam New Colony Khammam.

A4) Vemula Krishna, 2lyrs, Motor cycle mechanic R/o Road No.19 Agraharam Colony Khammam }

A5) Burri Vijay 23yrs, Decoration work R/o Brundavan Colony Puvvada Ajay Nagar Colony Khammam

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**వలిగొండ ఏప్రిల్ 13 ప్రజాక్షేత్రం** యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన చిట్టోజివరలక్ష్మి వెంకటనారాయణ చారి, కూతురు నవ్య వివాహ మహోత్సవానికి బోనగిరి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, బారాస సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి మొగోల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం,దీపాలు వెలిగించిన బీజేపీ కార్యకర్తలు


**భారతీయ జనతా పార్టీ తెలంగాణ పిలుపు మేరకు అంబేద్కర్ అస్మాన్ అభియాన్**

**చందూరు,ఏప్రిల్ 13(ప్రజక్షేత్రం):**భారతీయ జనతా పార్టీ తెలంగాణ పిలుపు మేరకు అంబేద్కర్ అస్మాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 14 ఏప్రిల్ తారీకున డా.బీ.ఆర్. అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని మునుగోడు నియోజవర్గంలోని చండూర్ మండలం పుల్లెంల గ్రామంలోని ఆయన విగ్రహాన్నీ శుభ్రం చేసి,పాలాభిషేకం చేసి,దీపాలు వెలిగించి అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్ళడానికి మనమంతా కృషి చేయాలని భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ పీఠికను సామూహికంగా చదువుదాం .ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి ,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శివర్ల యాదయ్య ,బూత్ అధ్యక్షులు గుండెబోయిన దిలీప్ యాదవ్ , పోలె సురేష్ ,మండల నాయకులు ఇరిగి శివ,గ్రామ బిజెపి నాయకులు,నకిరేకంటి రఘు గౌడ్,ముక్కాముల సైదులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య మండల అధ్యక్షులుగా దాచేపల్లి నరసింహా

**నాంపల్లి,ఏప్రిల్ 13(ప్రజక్షేత్రం):** నాంపల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నికల జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మిశెట్టి శ్రీనివాస్ ఎన్నికల అధికారి నల్లగొండ శ్రీనివాస్ ఎన్నికల పర్యవేక్షకుల బోనగిరి కిరణ్ కుమార్ జిల్లా మీడియా కమిటీ చైర్మన్ సోమశేఖర్ ప్రస్తుత మండల అధ్యక్షులు గౌరు కేశవులు ఆధ్వర్యంలో నాంపల్లి మండల గట్లమల్లేపల్లి గ్రామానికి చెందిన దాచేపల్లి నరసింహని మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా అందరి సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కొరకు పని చేస్తుమన్నారు.నా ఎన్నికకి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.ఈ సమావేశంలో సోమ శ్రవణ్ కుమార్ బండారు లక్ష్మయ్య తిరుమల నరసింహా అలంపల్లి మురళి గౌరు లలితయ్య మంచుకొండ సత్తయ్య మంచుకొండ శ్రీనివాసులు వీరమల్ల యాదయ్య వీరమల నరసింహా వీరమల్ల శ్రీనివాస్ కమిషట్టి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



# మా మాట నిలబెట్టుకున్నాం

**అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి చిత్రం ఆద్యంతం సినిమా హాల్లో నవ్వులు పుయిస్తుంది.. హీరో ప్రదీప్ మాచిరాజు**


**విశాఖపట్నం ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం ):**యాంకర్ ప్రదీప్ మాచిరాజు ప్రధాన పాత్రలో నటించిన సరికొత్త చిత్రం 'అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి' దీపిక పిల్లి కథానాయిక. దర్శకద్వయం నితిన్‌భరత్ దీనిని రూపొందించారు. శుక్రవారం ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తాజాగా ఈ సినిమా సక్సెస్ టూర్ నగరంలో జరిగింది. అనంతరం దశపల్ల హోటల్లో జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న ప్రదీప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ చిత్రానికి సపోర్ట్ చేసిన మహేష్ బాబు, రాంచరణ్ కి ధన్యవాదాలు చెప్పారు. ఈరోజు మాకెంతో సంతోషంగా ఉంది. ఏప్రిల్ 11వ తేదీని మా జీవితాల్లో మర్చిపోలేం. మా చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించిన రోజు అది. సినిమా ఆద్యంతం ప్రేక్షకులు నవ్వుకుంటారని మేము మాటిచ్చాం. ఆ మాట నిలబెట్టుకున్న రోజు అది. మాకెంతో సపోర్ట్ నిలిచిన డిస్ట్రిబ్యూటర్స్ కి ధన్యవాదాలు అన్నారు.. ప్రేక్షకుల ఒరిజినల్ రియాక్షన్స్ చూడాలనే ఉద్దేశంతో థియేటర్లలో దాక్కొని సినిమా చూశాం. వాళ్లు ఎంతగానో నవ్వుతుంటే మాకెంతో సంతోషంగా అనిపించింది. ఇలాంటి క్లీన్ కామెడీ ఎంటర్టైనర్ చూసి చాలా రోజులు అయిందని వారు అంటున్నారు. ఇలాంటి కథను రాసి.. అందులో మమ్మల్ని భాగం చేసిన దర్శకులు నితిన్, భరత్ కి ధన్యవాదాలు. అలాగే ఈ సినిమా కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికీ థాంక్యూ" అని ప్రదీప్ తెలిపారు. నటుడు నాని త్వరలో ఈ సినిమా చూడనున్నారని ఆయన చెప్పారు. ప్రేక్షకుల నుంచి వస్తోన్న స్పందన చూసి నాని తనకు ఫోన్ చేశారని తెలిపారు. సినిమా విజయం పట్ల కంగ్రాట్స్. చెప్పారన్నారు.అనంతరం కమెడియన్ జబర్దస్త్ గెటప్ శ్రీను మాట్లాడుతూ మంచి క్యారెక్టర్ ఇచ్చి ప్రేక్షకులను ఆద్యంతం నవ్వించే అవకాశం కల్పించినందుకు దర్శకలకు ధన్యవాదాలు తెలిపారు సినిమా మొత్తం నాతో పాటు వెన్నెల కిషోర్ సత్య బ్రహ్మానందం గారి లాంటి సీనియర్ యాక్టర్స్ తో మేము చేసిన సీన్స్ కడుపుబ్బ నవ్వించడం తమకి ఆనందాన్ని కలిగిస్తుంది అన్నారు..అనంతరం హీరోయిన్ దీపిక మాట్లాడుతూ.. ప్రేక్షకులు ఇంతగా ఈ చిత్రాన్ని ఆదరించడం సంతోషంగా ఉందన్నారు.. దర్శకులు నితిన్‌భరత్ మాట్లాడుతూ మేమున్ ఏది నమ్మి నిర్మించమో అది ఈ రోజు సక్సెస్ ద్వారా సంతోషంగా ఉందన్నారు.




# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పెంచాలి

- సర్వర్ డౌన్ సమస్యతో దరఖాస్తుదారుల ఆందోళన
- ప్రభుత్వం దృష్టి సారించి ఈనెల చివరి వరకు గడువు పెంచాలి.

**నిజామాబాద్,ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్రంలో రాజీవ్ వికాస్ ప్రతి గ్రామానికి చేరుకొని ప్రజలు రాజీవ్ యువ వికాస్ లో మీసేవ ఆన్లైన్ ద్వారా వారి అప్లికేషన్స్ చేసుకుంటున్నారు.ఈ సంగతి అందరికీ తెలిసింది.అయితే ఈనెల 14 చివరి తారీకు రాజీవ్ వికాస్ యొక్క గడువు ముగియానుంది. కావున మీసేవ ఆన్లైన్ సెంటర్ లో నందు సర్వర్ రాకపోవడంతో ప్రజలు దరఖాస్తులు చేసుకుందాము అనుకున్నగాని అప్లై కాకపోవడంతో ప్రజలు గడువు ముగుస్తుంది అనే భయం,మరోపక్క సర్వర్ డౌన్ ఉండుట్ల అప్లై అవ్వకపోవడంతో దరఖాస్తుదారులు భయం ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా కొందరు దరఖాస్తుదారులు కులం ఆదాయం ధృవీకరణ పత్రాలు లేక మూడు రోజులు ప్రభుత్వ సెలవుతో మరికొందరు ఇబ్బంది పడుతున్నారు. ఈ నెల చివరి వరకు గడువు పెంచాలని దరఖాస్తుదారులు తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గడువు పెంచినట్లయితే మరికొందరం దరఖాస్తు చేసుకుంటామని అంటున్నారు. దీనిపై తెలంగాణ ప్రభుత్వం దృష్టిసారించి గడువు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.





# అంబేద్కర్ జయంతి వేడుకలకు రూ.10,000 ఆర్థిక సాయం...

**సొంత నిధులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి**

**విశాఖపట్నం ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం ):**డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న అన్నదాన కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ విరాళం అందించారు. ఆశీలమెట్ట పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం ఇరువురికి రూ. 5000 చొప్పున నగదు ను అందజేశారు. 30వ వార్డు తాడి వీధి సచివాలయం అంబేద్కర్ విగ్రహం దగ్గర, అలాగే 34వ వార్డు కొబ్బరి తోటలో సోమవారం జరగనున్న అంబేద్కర్ జయంతి వేడుకలు పురస్కరించుకుని అయా యంగ్ స్టార్స్ సంఘం అధ్యక్షుడు సబ్బవరపు శివ, అంబేద్కర్ యువ సేవా సంఘం అధ్యక్షులు గాలి పార్వతి ల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలకు తన వంతు సాయంగా రూ.10, 000విరాళం అందించామని వాసుపల్లి గణేష్ కుమార్ వెల్లడించారు. భారత రాజ్యాంగం ద్వారా సమానత్వాన్ని, స్వేచ్ఛను అందించిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆశయాలుతో నడిచే ఏకైక పార్టీ వైసిపి మాత్రమే అన్నారు. నాడు ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమానికి పెద్ద పేట వేస్తూ కొట్లాది రూపాయలు అవినీతి రహితంగా పేదలకు చేరవేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. పేదవాడు అభివృద్ధి చెందుతేనే దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పిన అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలు చేసిన ప్రభుత్వం కూడా వైయస్సార్సీపీ నేనని గుర్తు చేశారు. నేడు మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు అంబేద్కర్ లాంటి మహనీయుల ఆశయాలను, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. అత్యధిక పేదరికం కలిగిన దక్షిణ నియోజకవర్గం అభివృద్ధికి తానెంతో కృషి చేశానని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కావాలన్నా పేదలకు మళ్ళీ సంక్షేమ అందాలన్నా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గా వైయస్సార్సీపి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. విశాఖ వైస్సార్సీపీ జిల్లా ఆర్.టి.ఐ అధ్యక్షుల వడ్డాది దిలీప్, క్యాషియర్ రాజేష్, పొతేల్ అప్పారావు, పుక్కల రవి,పుక్కల సురేష్, సబ్బవరపు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం

**జమ్మికుంట,ఏప్రిల్ 13 (ప్రజాక్షేత్రం):** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మూగల పరశురాములు పద్మ దంపతుల కూతురు ప్రియాంక వివాహం శ్రీకాంత్ తో మడిపల్లి గ్రామంలో వివాహం వేడుకలు జరగగా నూతన వధూవరులైన ప్రియాంక వివాహం శ్రీకాంత్ లను నిండు మనసుతో ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం.ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి చెన్నవేన రమేష్ కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల సాంబశివరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు ఎగ్గేటి కుమారస్వామి తొర్నె సంతోష్ మాసాడి కిషన్ రావు వడ్లూరి రాములు యువజన కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ల్యాదల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయనిగా పేరుగాంచిన కింగ్ జార్జి ఆసుపత్రిలో సామాన్య ప్రజలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపిన కేజీహెచ్ ప్రధానవైద్యాధికారి డాక్టర్ శివానంద

**విశాఖపట్నం,ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం ):**కేజీహెచ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ మెహర్ కుమార్,డాక్టర్ వాసవీ లత తో కలిసి డాక్టర్ శివానంద మాట్లాడుతూ రోగుల సౌకర్యార్థం ఇప్పటివరకూ వారానికి రెండురోజులు నిర్వహించే వివిధ సూపర్ స్పెషాలిటీ అవుట్ పేషంట్ విభాగాలను వారంలో అన్నిరోజులు నిర్వహించే విధంగా మార్పుచేసినట్లు తెలిపారు.ఇప్పటివరకు వారంలో రెండురోజులు ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం పన్నెండు గంటలవరకు మాత్రమే 12 సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో సేవలందేవని,సోమవారం నుంచి వారంలో అన్నిరోజులు ఉదయం తొమ్మిదినుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు,తిరిగి మధ్యాహం రెండు నుంచి సాయంత్రం నాలుగు గంటలవరకు రోగులకు సేవలందిస్తామని తెలిపారు.తద్వారా దూర ప్రాంతాలనుంచి వచ్చే రోగులకు అదేరోజు అవసరమైన పరీక్షలు,చికిత్స పూర్తవుతుందని డాక్టర్ శివానంద ఆశాభావం వ్యక్తం చేసారు.ప్రివెంటివ్ ఆంకాలజి విభాగంలో కూడా అన్నిరోజులు ఓపీ సేవలందించడానికి సూపర్ స్పెషాలిటీ వైద్యులు ముందుకు వచ్చారన్నారు. రోగుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఆయా ఓపీ విభాగాల్లో పూర్తిస్థాయి సేవలందించడానికి సముఖుత వ్యక్తం చేసిన సూపర్ స్పెషాలిటీ వైద్యులకు డాక్టర్ శివానంద కృతజ్ఞతలు తెలిపారు.కే జీ హెచ్ లో మందుల కొరత ఉందని ఇటీవల కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలు అవాస్తవాలని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ల సహకారంతో ఇటీవల కోటి ఏభై లక్షల రూపాయలు విలువచేసే మందులు సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ నుంచి తీసుకున్నామని తెలిపారు. యాంటీబయాటిక్స్,పెయిన్ కిల్లర్ మందులు ఏ రోగికైనా వారం రోజులకు మాత్రమే సిఫారసు చెయ్యాలని,కానీ అందుకు విరుద్ధంగా తొంభై రోజులకు మందులు తీసుకున్న రోగి ని రోజు వారీ తనిఖీలో గమనించి డ్రగ్ అడిట్ నిర్వహించినట్లు తెలిపారు. వెంటనే అన్ని విభాగాల హెచ్ఓడీ లకు,వైద్యులకు అవసరానికి మించి మందులు ప్రిస్క్రైబ్ చెయ్యవద్దని ఆదేశించినట్లు తెలిపారు.దీనిలో భాగంగా డ్రగ్ ఆడిట్ కమిటీ,ప్రిస్క్రిప్షన్ అడిట్ కమిటీ లు వేసినట్లు తెలిపారు.దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్న రోగులకు తొంభై రోజులకు సరిపడే విధంగా మందులు యధావిధిగా అందచేస్తామని తెలిపారు.రోగులకు నిరంతరం సేవలందించడానికి తాను,ఆసుపత్రి వైద్యులు సిద్ధంగా ఉన్నట్లు డాక్టర్ శివానంద తెలిపారు.ఇతరత్రా సమస్యలు ఏమైనా తలెత్తితే తనదృష్టికి తీసుకురావాలని డాక్టర్ శివానంద కోరారు.



## ఇల్లంతకుంట అపర భద్రాద్రిలో

# నేడే పెద్ద రథోత్సవం

- భారీగా హాజరుకానున్న భక్తులు
- ఏర్పాట్లను పరిశీలించిన ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు

**జమ్మికుంట,ఇల్లంతకుంట ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):**ఇల్లంతకుంట లో అపర భద్రాద్రిలో ఆదివారం రాత్రి 11గంటలకు చంద్ర రథోత్సవం (పెద్ద రథం) పైకి స్వామివారిని తీసుకొని వచ్చి సోమవారం సాయంత్రం సుమారు 4 గంటలకు ఊరేగింపు కార్యక్రమాన్ని ఆలయ కమిటీ భక్తుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించనున్నారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం ఆలయంలో ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో నిర్వహిస్తారని భక్తులందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు.స్వామి వారి కళ్యాణం తర్వాత జరిగిన కార్యక్రమాల్లో భాగంగా నేడు స్వామివారిని చంద్ర రథం పైకి తీసుకొని వచ్చి ఆలయ పుర వీధుల గుండా స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు చేయడం ఆనవాయితీగా వస్తుంది. నేడు జరగబోయే ఈ పెద్ద రతోత్సవం కార్యక్రమానికి సుమారు 50 వేల మంది వరకు భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు ఏర్పాట్లను పర్యవేక్షించారు స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు క్యూలైన్ మార్గాన్ని, చలువ పందిర్లు, వైట్ టెంట్ పాండా లు,తాగునీటి ఏర్పాట్లను పరిశీలించారు. నేడు జరగబోయే పెద్ద రథం కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను చేశామని భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రశాంతంగా తమ గమ్యస్థానాలకు చేరుకునే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.స్వామి వారి కళ్యాణం తర్వాత జరిగే పెద్ద ఉత్సవం రథోత్సవము అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో ధర్మ కర్తలు పరమేష్,చిరంజీవి,రామ్ రెడ్డి, రాజేందర్,నారాయణ రెడ్డి,నాగరాజు రాజు యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.



## లారీ అసోసియేషన్ అధ్యక్షులుగా రాజయ్య కార్యదర్శులుగా మాజీద్ ఏకగ్రీవం

**జమ్మికుంట,ఏప్రిల్ 13 (ప్రజాక్షేత్రం):**హుజురాబాద్ పట్టణంలో జరిగిన లారీ అసోసియేషన్ ఎలక్షన్ లో ప్రెసిడెంట్ గా రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా సెక్రటరీగాఎండి మాజీద్,వైస్ ప్రెసిడెంట్అహ్మద్, జాయింట్ సెక్రెటరీగా సయ్యద్ మునిర్,క్యాషియర్ గాజనార్ధన్ రెడ్డి లు ఎన్నికయ్యారు.లారీ డ్రైవర్ల,క్లీనర్ల సమస్యల పరిష్కారం కోసం తమ పాలకవర్గం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు పేర్కొన్నారు. కాగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు లారీ అసోసియేషన్ సభ్యులు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.



# వైభవోపేతంగా పెద్దాపూర్ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు..!

- ముగిసిన యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి జాతర
- కన్నులపండుగగా రథోత్సవ కార్యక్రమం
- భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన బ్రహ్మోత్సవ నిర్వాహకులు

**సుల్తానాబాద్ /జూలపల్లి, ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):** జూలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామ శివారులోని యోగానంద లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం వైభవోపేతంగా ముగిసాయి.ఆదివారం తెల్లవారుజామున రథోత్సవ కార్యక్రమాన్ని ఆలయ బ్రహ్మోత్సవ నిర్వాహకులు గొట్టేముక్కుల రవీందర్ రెడ్డి, గొట్టేముక్కుల రాజభాస్కర్ రెడ్డి, ఆలయ ఏవో సదయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ బ్రహ్మోత్సవ నిర్వాహకుల ఆహ్వానం మేరకు పెద్దపల్లి శాసనసభ్యులు సి.హెచ్ విజయ రమణారావు హాజరై,ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యోగానంద లక్ష్మీ నరసింహస్వామి రాథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయ బ్రహ్మోత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ రథోత్సవానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలతో పాటు మంచిర్యాల, తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు బ్రహ్మోత్సవ నిర్వాహకులు తెలిపారు. పోలీసులు వాహనాల పార్కింగ్, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చెర్మన్ గండు సంజీవ్, సింగల్ విండో చెర్మన్ పుల్లరి వేణుగోపాల్ రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు దరబోనా నర్సింగ్ యాదవ్, బొజ్జ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ, గొట్టేముక్కల రజిని రవీందర్ రెడ్డి, కొమ్మ పోచాలు, కొండ కొమురయ్య, జక్కని శెంకర్, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**మహమ్మాయిదేవిని దర్శించుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే...**

సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ మహమ్మాయిదేవి అమ్మవారిని ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బ్రహ్మోత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ బ్రహ్మోత్సవ నిర్వాహకులు దేవరకొండ కృష్ణమాచార్యులు, దేవరకొండ రాధాకృష్ణమాచార్యులు, దేవరకొండ శ్రీధరాచార్యులు, ఈశ్వరచార్యులు, రాజ బ్రహ్మచార్యులు, ఆలయ అర్చకులు మరియు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**వలిగొండ,ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో పోలేపల్లి రాము ప్రమాదస్తు గ్యాస్ సంఘటనలు చనిపోయిన రాము కుటుంబ సభ్యులకు బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రూ.10,000 వారికి ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెరుకు శివయ్య, ఈ తాప రాములు,మొగిలి పాక నరసింహ,పోలేపల్లి వీరస్వామి,బాలకృష్ణ స్వామి, బాల నరసింహ,ఎల్ల స్వామి, శంకరయ్య,స్వామి,జహంగీర్ పోలేపల్లి స్వామి,అశోక్, సైదులు ,కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి పనులను పరిశీలన

**పెద్దపల్లి ఎమ్మెల్యే సి.హెచ్ విజయ రమణారావు**

**సుల్తానాబాద్, ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో( డిమ్ ఫ్ టీ )నిధులతో చేపడుతున్న పలు రోడ్లు, డ్రైనేజీల నూతన నిర్మాణాలను స్థానిక నాయకులతో మరియు కాంట్రాక్టర్లతో కలిసి ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పలు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మీ సేవ చరిత్రలోనే రికార్డు స్థాయి అప్లికేషన్లు!

# దెబ్బకు సర్వర్ డౌన్

**తెలంగాణ బ్యూరో ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):** మీ సేవలో వివిధ రకాల గవర్నమెంట్ సర్వీస్ లకు సంబంధించిన సేవలందిస్తారు. సర్టిఫికెట్ జారీ చేయటం వివిధ రకాల బిల్లుల చెల్లింపులు ప్రభుత్వ పథకాల వివరాలు ఇలా పలు సర్వీసులను మీ సేవలో పొందవచ్చు. ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రారంభించిన దానికి సంబంధించిన పత్రాలను జతపరచాలంటే సదరు సర్టిఫికెట్లను పొందాలంటే మీసేవ కేంద్రానికి వెళ్లాల్సిందే. క్యాస్ట్ సర్టిఫికెట్ ఇన్కమ్ సర్టిఫికెట్ ఓటర్ ఐడి ఆధార్ కరెక్షన్స్ ఇలా పలు సర్వీసులు మీ సేవ ద్వారానే పొందుతుంటారు. నిరుద్యోగ యువతను ఆదుకునే విధంగా ప్రభుత్వం రీసెంట్ గా ప్రకటించిన రాజీవ్ యువ వికాసానికి భారీ స్థాయిలో అప్లికేషన్లు వచ్చాయి. ఈ అప్లికేషన్లను కూడా మీ సేవ కేంద్రాల్లో సబ్మిట్ చేయాల్సి ఉండటంతో ఒక్కసారిగా మీ సేవ కేంద్రాలకు జనాల తాకిడి పెరిగింది. అసలు మీసేవ చరిత్రలోనే రికార్డు స్థాయిలో కేవలం రెండు మూడు వారాల్లో సుమారు 14 లక్షల దరఖాస్తులు వచ్చాయి. రాజీవ్ వికాసం కోసం దరఖాస్తు చేయాలన్న దరఖాస్తు చేయడానికి కావలసిన సర్టిఫికెట్లు సబ్మిట్ చేయాలన్న సర్టిఫికెట్స్ లేని వారు మీ సేవ కేంద్రాలకు క్యూ కడుతున్నారు. ఈనెల 14తో రాజీవ్ యువ వికాసానికి అప్లై చేసుకునే ముగియనుంది. రాజు యువ వికాస్ పథకం ప్రకటించిన తర్వాత మార్చి 24 నుంచి ఇప్పటివరకు 14 లక్షల పైగా అప్లికేషన్స్ వచ్చాయి. రాజీవ్ యువ వికాస్ కింద ఒక్కరికి కనీసం 50,000 నుంచి 4 లక్షల వరకు ప్రభుత్వం రుణాలు ఇస్తుంది. ఈ రుణాలు పొందాలంటే అర్హతగా వైట్ రేషన్ కార్డ్ లేదంటే గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నరలోపు పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల వరకు ఆదాయం ఉన్నట్టుగా ఇన్కమ్ సర్టిఫికెట్ ని ప్రొవైడ్ చేయాల్సి ఉంటుంది. చాలామంది వద్ద ఇన్కమ్ సర్టిఫికెట్ లేకపోవడంతో మీ సేవలో తాకిడి పెరిగింది. ఈ నెల 14న చివరి తేదీ తర్వాత వచ్చిన అప్లికేషన్లను కేటగిరీలు, కార్పొరేషన్లు, సమైక్యలవారీగా విభజించనున్నారు. సుమారు 6వేల కోట్లను నిరుద్యోగ యువతకు రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం భావించిన నేపథ్యంలో ఈ నెల 16న బ్యాంకర్లతో సమావేశమై రుణాలు తదితరు అంశాలపై కార్యచరణ రూపొందించనున్నట్లుగా తెలుస్తోంది. రాజీవ్ యువ వికాసం పథకం కింద రుణాలు పొందాలంటే అవసరమైన క్యాస్ట్ సర్టిఫికెట్ ఇన్కమ్ సర్టిఫికెట్ కోసం మార్చి 24 దరఖాస్తులు ప్రారంభిస్తే ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 13.98 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇంత తక్కువ సమయంలో ఎన్ని లక్షల దరఖాస్తుల రావడం మీసేవ చరిత్రలో రికార్డుగా నిలిచింది. గత 15 రోజుల్లో 11.34 లక్షల అప్లికేషన్లను యాక్సెప్ట్ చేశారు ఇంకా 2.64 లక్షల దరఖాస్తులు అప్లికేషన్స్ పెండింగ్లో ఉన్నట్టుగా తెలుస్తోంది. అయితే సర్వర్లు డౌన్లోడ్ సమస్యను దృష్టిలో ఉంచుకొని వరుస సెలవులు కూడా ఉండటంతో గడువు ఈ నెలాఖరి వరకు పొడిగించాలని కోరుతున్నారు.




## ఆత్మ రక్షణకు కరాటే సాధన అవసరం..!

- ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్
- ఐపీఎస్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ

**సుల్తానాబాద్, ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):** ఆత్మ రక్షణకు కరాటే సాధన అవసరమని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. శనివారం స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఆవరణలో ఒకినవ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె వసంత్ కుమార్ చీఫ్ ఎగ్జామినర్, బ్లాక్ బెల్ట్ వారు హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ క్రీడాకారులను అభినందిస్తూ కరాటే, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల ఏకాగ్రత, పట్టుదల, మెమొరీ పవర్, సాహసం పెరుగుతుందని, ఆత్మరక్షణకు తోడ్పడుతుందని అన్నారు. గ్రాండ్ మాస్టర్ కే వసంత్ కుమార్ మాట్లాడుతూ చదువుతోపాటు కరాటే, మార్షల్ ఆర్ట్స్ క్రీడలను ప్రోత్సహిస్తున్న ఇండియన్ పబ్లిక్ పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. చిన్న వయసులోనే కరాటే, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల మెంటల్ గా స్టామినా కూడా పెరుగుతుందని,రోగాలను దూరం చేస్తుందని, తల్లిదండ్రులు చిన్నారులను ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో విజయం సాధించిన క్రీడాకారులకు బెల్ట్ లను సర్టిఫికెట్స్ లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ కనకేష్, పీఈటీలు సత్యం, ఇక్బాల్, సతీష్, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## మారుతున్న సమాజానికి అనుగుణంగా ప్రతి రంగంలో అప్ డేట్ కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని : చేవెళ్ల ఏసీపీ బంటు కిషన్

**శేరిలింగంపల్లి ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):** విద్యార్థులు ఆయా రంగాల్లో రాణించేలా స్టెప్ ఐటీ సంస్థ దోహదపడుతుందని, విద్యకు, పరిశ్రమలకు ఈ సంస్థ అంతరాన్ని తగ్గిస్తూ మంచి అభ్యాసకులుగా మారుస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఈ సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. స్టెప్ ఐటీ ఫౌండర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ ప్రతి కోర్సు వాస్తవ ప్రపంచ సంసిద్ధత, విశ్వాసం కోసం రూపొందించబడిందన్నారు. కాలేజీలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోకి వెళ్లి విద్యార్థులకు ఆన్ లైన్ ద్వారా ఆయా రంగాల్లో శిక్షణ ఇచ్చి నిష్ణాతులను చేయడం తమ ఉద్దేశ్యమన్నారు. చదువుకున్న వారందరికి ఏదో ఒక రంగంలో ఉపాధి సంపాదించాలనే లక్ష్యంతో స్టెప్ ఐటీని ప్రారంభించామని చెప్పారు.



## ధర్మరాజు గా ఉండాలిసిన జానారెడ్డి దృతారాష్ట్రుడిగా వ్యవహారిస్తున్నాడు

- త్వరలో తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పదవి గ్యారంటీ అంటూ ప్రచారం
- జానారెడ్డి వంటి సీనియర్లు ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి విమర్శలు

**మునుగొడు ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):** తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదం తెలిపినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో, కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు మంత్రి పదవి దక్కడం పక్కా అని, ఆ మేరకు పార్టీ హామీ ఇచ్చిందని తెలిపారు. అయితే, కొందరు కావాలనే రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాజీ మంత్రి జానారెడ్డి పేరును ప్రస్తావించారు. ధర్మరాజులా వ్యవహరించాల్సిన జానారెడ్డి వంటి సీనియర్ నేతలు ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నారని విమర్శించారు. జానారెడ్డి 30 ఏళ్లు మంత్రిగా పనిచేశారని... కానీ రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు పదవులు ఇవ్వాలని ఆయనకు ఇప్పుడు గుర్తుకు వచ్చిందా? అని రాజగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నకు మంత్రి పదవి ఉందని, తమ్ముడికి మంత్రి పదవి ఇవ్వకూడదా? అని ప్రశ్నించారు. తాను పదవుల కోసం ఎవరి వద్ద యాచించనని, మంత్రి పదవి అనేది అడుక్కుంటే వచ్చేది కాదని అన్నారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాజగోపాల్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.




# యాదాద్రిలో భక్తుల రద్దీ

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):** రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో ఇవాళ భక్తుల రద్దీ పెరిగింది. వేకువ జామునుంచే స్వామివారి దర్శనానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వరుస సెలవులు కావడంతో ఆలయానికి ఒక్కసారిగా భక్తుల రద్దీ పెరిగింది. లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీ పెరగడంతో ఎలాంటి అవాంఛనీయ అధికారులు తగిన చర్యలు చేపట్టారు.



**ధర్మ దర్శనానికి 3 గంటల సమయం**

యాదాద్రి ఆలయానికి భక్తుల రద్దీ పెరగడంతో స్వామి వారి ధర్మ దర్శనంకు 3 గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనంకి ఒక గంటన్నర సమయంపడుతోంది. క్షేత్ర పరిసరాలు భక్తుల సందడి కనిపిస్తుంది. దర్శన క్యూలైన్లు, ఆలయ మాఢ వీధుల్లు, కళ్యాణకట్ట, పుష్కరిణి, కొండపైబస్టాండ్, వ్రత మండపం ఘాట్ రోడ్డు వెంట భక్తులతో కిటకిటలాడుతున్నది. ఆలయంలో స్వామివారి నిత్య కళ్యాణం పర్వంలో సువర్ణ పుష్పార్చన, వేద ఆశీర్వచనం భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## ఎల్కతుర్తి సభకు వేలాదిగా తరలిరండి : మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి




**తాండూరు ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):** ఉమ్మడి వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తాండూరు నుంచి వేలాదిగా తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం తాండూరు పట్టణంలోని రోహిత్ రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం రోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను పండుగలా నిర్వహించనున్నట్టు తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డాక చరిత్రలో నిచిపోయేలా కేసీఆర్ హయాంలో అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. మిషన్ భగీరథ, రైతు బంధు పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపురితమైన హామీతో అధికారంలోకి వచ్చిందని, ప్రజలకు ఇచ్చిన హామీలలో రుణమాఫీ పూర్తికాలేదని, రైతుబంధు రాలేదని, కల్యాణలక్ష్మి రూ.లక్ష, తులం బంగారంకు దిక్కులేదని, రూ.4 వేల పింఛన్ రాలేదన్నారు. ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. హెచ్‌సీయూలో 400 ఎకరాల భూమి కబ్జా చేసేందుకు విద్యార్థుల పై లాఠీచార్జి చేశారని, హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూల్చేశారని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజాసమస్యల పై బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, ఉమా శంకర్, రాకేష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఉక్కు' పరిరక్షణ పోరాటం చారిత్రాత్మకం

**విశాఖపట్నం ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):** వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకోవడం కోసం 1522 రోజులుగా పోరాటం చేస్తున్న విశాఖ ఉక్కు కార్మికుల మనోధైర్యం, పోరాట పటిమ వెలకట్టలేనివని, ఈ పోరాటం చారిత్రాత్మకమైనదని సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి అన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని ఆయన ఆదివారం సాయంత్రం సందర్శించారు. ఉక్కు పరిరక్షణ పోరాటానికి మద్దతు తెలుపుతూ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్లాంట్‌కు ప్యాకేజీ ప్రకటించడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని తెలిపారు. ప్రయివేట్ వ్యక్తులకు అమ్మడానికి ముందు స్టీల్‌ప్లాంట్‌కు ఎలాంటి అప్పులూ లేవని చూపించేందుకే ఈ ప్యాకేజీని ప్రకటించారన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి సొంత గనులు కేటాయించకపోవడం దారుణమన్నారు. ప్లాంట్ పరిరక్షణ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మోడీతో మాట్లాడాలని తెలిపారు. స్టీల్‌ప్లాంట్ కోసం యువకునిగా ఉన్నప్పుడు పోరాడిన వెంకయ్యనాయుడు ఇప్పుడు మాట్లాడాల్సిన అవసరముందన్నారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ దేశంలోనే అత్యధికంగా ఉపాధి అవకాశాలు కల్పించిన స్టీల్‌ప్లాంట్‌లోని కార్మికులు నేడు అర్ధాకలితో పని చేయాల్సి వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, జె.అయోధ్యరామ్, సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్, పోరాట కమిటీ నాయకులు పాల్గొన్నారు.



# ఢిల్లీ దూకుడుకు బ్రేక్





## ఉత్కంఠ పోరులో ముంబై విజయం
## 12 పరుగుల తేడాతో గట్టెక్కిన హార్దిక్ సేన
## 3 వికెట్లు పడగొట్టిన కర్ణ్ శర్మ

**స్పోర్ట్స్ బ్యూరో ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):**

ఢిల్లీ క్యాపిటల్స్ జైత్రయాత్రకు బ్రేక్ పడింది. ఐపీఎల్ 18లో ముంబయి ఇండియన్స్ రెండో విజయం సాధించింది. ఢిల్లీతో జరిగిన ఉత్కంఠ పోరులో హార్దిక్ సేన 12 పరుగుల తేడాతో నెగ్గింది. తొలుత ముంబయి నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. తిలక్ వర్మ(59) టాప్ స్కోరర్. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ 19 ఓవర్లలో 193 పరుగులకు ఆలౌట్ అయింది. బుమ్రా వేసిన 19వ ఓవర్‌లో చివరి మూడు బంతులకు ముగ్గురు ఢిల్లీ బ్యాటర్లు రనౌట్స్‌గా వెనుదిరిగారు. దీంతో ఆ జట్టు అనూహ్యంగా చివరి మెట్టుపై బోల్తా పడింది. ఆ జట్టులో కరుణ్ నాయర్ (89: 40 బంతుల్లో 12 ఫోర్లు, 5 సిక్స్‌లు) విశ్వరూపం ప్రదర్శించాడు. ముంబయి బౌలర్లలో కర్ణ్ శర్మ 3, శాంట్నర్ 2, దీపక్ చాహర్, బుమ్రా ఒక్కో వికెట్ తీశారు.

తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. తిలక్ వర్మ (59: 33 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధశతకంతో చెలరేగాడు. ఓపెనర్ రోహిత్ శర్మ(18) మరోసారి నిరాశపరిచాడు. ఐదో ఓవర్లో విప్రజ్ వేసిన చివరి బంతికి ఎల్బీగా వెనుదిరిగాడు. మరో ఓపెనర్ రికెల్టన్(41: 25 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. రోహిత్ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన సూర్య కుమార్ యాదవ్(40: 28 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) కూడా బ్యాట్ ఝుళిపించాడు. చివర్లో నమన్ (38*: 17 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు)ఉన్నంత సేపు దూకుడుగా ఆడాడు. ఢిల్లీ బౌలర్లలో విప్రజ్, కుల్దీప్ రెండేసి వికెట్లు.. ముకేశ్ ఒక వికెట్ తీశారు.

# పాపం ప్రీతి

- పంజాబ్ కు రివర్స్ ట్రోలింగ్
- ప్రీతీ జింటా టార్గెట్ గా రెచ్చిపోయిన మీమర్లు
- సోషల్ మీడియాలో నవ్వుల్ నవ్వుల్

**స్పోర్ట్స్ బ్యూరో ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):**

ఐపీఎల్ టీమ్స్‌లో చాలా యాక్టివ్‌గా ఉండే సోషల్ మీడియా ఏదంటే టక్కున గుర్తుకొచ్చేది రాజస్థాన్ రాయల్స్. ఆర్ఆర్ సోషల్ మీడియా కౌంటర్లు, ట్రోల్స్ మామూలుగా ఉండవు. ఐపీఎల్‌లో ఆర్ఆర్ మ్యాచ్ ఉందంటే ఫస్ట్ అందరూ ఆ జట్టు సోషల్ మీడియా అకౌంట్లు ఓపెన్ చేస్తారు. అప్పుడప్పుడు ఓన్ ప్లేయర్స్‌ని కూడా రాజస్థాన్ సోషల్ మీడియా రోస్ట్ చేస్తుంది. ఈ సీజన్‌లో ఆ రోల్‌ని పంజాబ్ కింగ్స్ తీసుకున్నట్లు కనిపిస్తోంది.

ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్ అన్నప్పటి నుంచి పంజాబ్ కింగ్స్ సోషల్ మీడియా చాలా యాక్టివ్ అయింది. హైదరాబాద్‌లో అడుగుపెట్టినప్పుడు దుబాయ్ శీను డైలాగ్ ఫ్యాన్స్‌కి హాయ్ చెప్పిన పంజాబ్ కింగ్స్ వెళ్లేటప్పుడు మాత్రం బాలయ్య బాబు డైలాగ్‌తో బాయ్ చెప్పింది. సరిపోతుందా శనివారం అని ఛాలెంజ్ చేసి సర్‌సర్లే ఎన్నెన్నో అనుకుంటాం అని ముగించింది.

ఉప్పల్ స్టేడియం వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ పంజాబ్ కింగ్స్ మధ్య మ్యాచ్ ప్రారంభానికి ముందు నుంచి పంజాబ్ కింగ్స్ సోషల్ మీడియా కయ్యానికి కాలు దువ్వుతూనే ఉంది. తెలుగు సినిమా డైలాగ్స్‌తో ఆరెంజ్ ఆర్మీని రెచ్చగొట్టింది. ప్రభాస్ వీడియోతో శరణమా.. రణమా అంటూ సవాల్ విసిరింది. పంజాబ్ కింగ్ బ్యాటింగ్ చూసి ఈ రోజు 300 ఉండొచ్చు అని.. తగ్గేదేలే అంటూ మీసం మెలేసింది.

అయితే సన్‌రైజర్స్ సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టినప్పటి నుంచి పంజాబ్ కింగ్స్ సోషల్ మీడియా పోస్ట్‌లు నవ్వు తెప్పించాయి. ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ ఊచకోతకు బ్రహ్మానందం ఫొటో పోస్ట్ చేసి మీకు దండం పెడతా ఆపండిరా నాయనా అన్నట్టు పోజిచ్చారు. వికెట్ పడకుండానే మ్యాచ్ ముగిస్తారేమో అని ఖలేజా మహేష్ బాబు ఫొటోతో ఇంక నావల్ల కాదురా నాయనా అని చేతులెత్తేసింది. తీరా మ్యాచ్ ముగిశాక వీరభద్ర సినిమాలో బాలకృష్ణ జిఫ్‌తో సర్‌సర్లే ఎన్నెన్నో అనుకుంటాం అన్నీ జరుగుతాయా ఏంటీ అని ముగించింది.


ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ జట్టు 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 245 పరుగులు చేసింది. ప్రియాన్ష్ 36, ప్రభుసిమ్రాన్ 42, శ్రేయాస్ అయ్యర్ 82, ఆఖర్లో స్టాయినీస్ 34 పరుగులు చేశారు. భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు 18.3 ఓవర్లలోనే రెండు వికెట్ల నష్టానికి 247 పరుగులు చేసింది. ట్రావిస్ హెడ్ 66, అభిషేక్ శర్మ 141 పరుగులు చేసి మ్యాచ్‌ని ఒంటిచేత్తో గెలిపించారు.



# బౌలింగ్ మీద గురి పెట్టండి బ్రో..

- బౌలింగ్ లో ఫెయిల్ అవుతున్న ఎస్ఆర్‌హెచ్
- అభిమానులకు ప్రతి మ్యాచ్ లో నిరాశే..
- షమీపైనే భారమంతా..

**స్పోర్ట్స్ బ్యూరో ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):**



స్వయంగా కెప్టెనే స్టార్ పేసర్. అతడికి తోడుగా ఓ సీనియర్ ఫాస్ట్ బౌలర్. వీరితోపాటు ఒకప్పటి 'పర్పుల్' క్యాప్ హీరోనూ పేసర్‌గా తెచ్చుకుంది. ఇంతమంది స్టార్లున్నా సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్ మాత్రం తీసికట్టుగానే తయారవుతోంది. ఒకప్పుడు ఎస్ఆర్‌హెచ్ బౌలింగ్ అంటే అందరికీ హడల్. ఇప్పుడు మాత్రం వీరి బౌలింగ్‌లో ప్రత్యర్థి బ్యాటర్లు వీరబాదుడు బాదుతుండటం ఫ్యాన్స్‌ను నిరాశకు గురి చేస్తోంది. తాజాగా పంజాబ్ కింగ్స్ హైదరాబాద్‌పై 240 ప్లస్ పరుగులు చేయడం గమనార్హం. బ్యాటర్లు రాణించి భారీ టార్గెట్‌ను ఛేదించారు కాబట్టి సరిపోయింది. లేకపోతే మరో ఓటమిని మూటగట్టుకునేదే.

**ఆ పరిణితి ఎక్కడ?**


ఔటీ20ల్లో బ్యాటర్లదే హవా అని తెలిసిందే. కానీ, తెలివిగా బంతులేస్తే వారిని కట్టడి చేయొచ్చని బౌలర్లు నిరూపించారు. పవర్‌ప్లేలో బ్యాటర్లు విరుచుకుపడుతూ ఉంటారు. అక్కడా వికెట్లు తీసి సత్తా చాటిన 'స్టార్' పేసర్లూ ఉన్నారు. ఆ జాబితాలో భువనేశ్వర్ కుమార్ ఒకడు. అతడిని వదిలేసిన ఎస్ఆర్‌హెచ్ షమీని తీసుకుంది. షమీ కూడా సీనియరే. భారత్ తరఫున ఎన్నో మ్యాచుల్లో గెలిపించాడు. ఐపీఎల్‌లోనూ పలు సీజన్లలో తన సత్తా ఏంటో చూపించాడు. గుజరాత్ తరఫున గత ఎడిషన్లలో అదరగొట్టాడు. అలాంటి బౌలర్ నుంచి హైదరాబాద్ అభిమానులు చాలా ఆశించారు. తీరా ఇక్కడికి వచ్చాక నాణ్యమైన ప్రదర్శన చేయలేక ఇబ్బందిపడుతున్నాడు. గత ఐదు మ్యాచుల్లో కనీసం 11 ఎకానమీతో పరుగులు ఇచ్చాడు. తాజాగా పంజాబ్‌తో మ్యాచ్‌లో ఏకంగా 75 పరుగులు సమర్పించుకున్నాడు. ఆరు మ్యాచుల్లో కేవలం ఐదు వికెట్లే పడగొట్టాడు. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటే.. వైవిధ్యంగా బంతులేస్తేనే ఫలితం సానుకూలంగా వస్తుందనేది కాదనలేని సత్యం. ఈ విషయంలో షమీ కాస్త సమయస్ఫూర్తి ప్రదర్శించాలి. స్లో బంతులు, ఆఫ్ కట్టర్లు, బౌన్సర్లను సరైన సమయంలో సంధిస్తేనే ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేయగలమని క్రికెట్ విశ్లేషకుల సూచన.

**నిలకడ లేకుండా..**

కెప్టెన్ పాట్ కమిన్స్ సూపర్ బౌలర్. ఆసీస్ జట్టును బౌలింగ్ ప్రతిభతో గెలిపించాడు. గత ఐపీఎల్ సీజన్‌లోనూ హైదరాబాద్‌ను ఫైనల్‌కు తీసుకెళ్లాడు. మరి అలాంటి కమిన్స్ నుంచి ఈసారి పేలవ బౌలింగ్ రావడం అభిమానులను షాక్‌కు గురి చేస్తోంది. అయితే, దీనికి కారణం కూడా లేకపోలేదు. షమీ తేలిపోవడంతో ఆ భారం కమిన్స్‌పై పడుతోందనేది కొందరి వాదన. గతంలో పవర్ ప్లే స్పెషలిస్ట్ భువనేశ్వర్ ముందుండి నడిపించేవాడు. తొలి ఆరు ఓవర్లలో ప్రత్యర్థికి చెందిన బ్యాటర్లను ఒత్తిడికి గురి చేసి వికెట్ తీసేవాడు. ఆ తర్వాత నట్టూ (నటరాజన్) కూడా కట్టుదిట్టంగా బంతులేసేవాడు. ఎలాంటి ఒత్తిడి లేకుండా కమిన్స్ విజృంభించేవాడు. ఈసారి కొన్ని మ్యాచుల్లో ఫర్వాలేదనిపించినా సరిపోలేదు. ఆరు మ్యాచుల్లో 4 వికెట్లే పడగొట్టాడు. ఆడమ్ జంపాను రెండు మ్యాచుల్లో ఆడించినా పెద్దగా ప్రయోజనం దక్కలేదు. 8 ఓవర్లలో 94 పరుగులు సమర్పించాడు. హైదరాబాద్ తరఫున హర్షల్ పటేల్ టాప్ వికెట్ టేకర్. ఇప్పటి వరకు 8 వికెట్లు తీశాడు. కానీ, భారీగా పరుగులు ఇస్తుండటం కలవరానికి గురి చేసే అంశం. మొత్తం 17 ఓవర్లలో 164 పరుగులు అంటే దాదాపు 9కిపైగా సగటుతో బౌలింగ్ చేస్తున్నాడు. యువ స్పిన్నర్ జీషాన్ అన్సారీ తనకొచ్చిన ఛాన్స్‌ను సద్వినియోగం చేసుకుంటున్నాడు. సిమర్‌జిత్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోలేక ఇబ్బంది పడ్డాడు.

**బ్యాటింగ్‌పైనే భారం వద్దు..**

ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ నుంచి సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లపైనే ఎక్కువ ఒత్తిడి ఉంది. ఓడిపోయిన వాటిల్లో బ్యాటింగ్ విభాగం సరిగా ఆడలేదని విమర్శలు చేసినా.. కీలకంగా వ్యవహరించాల్సిన బౌలింగ్ ఏ దశలోనూ మెప్పించలేదు. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా లేనప్పుడు బౌలర్లే బాధ్యతాయుతంగా ప్రత్యర్థిని కట్టడి చేయాలి. అలా జరగడంలో విఫలమైనందునే సన్‌రైజర్స్‌కు వరుసగా నాలుగు పరాజయాలు ఎదురైనట్లు గణాంకాలు చూస్తే తెలిసిపోతుంది. ఎస్ఆర్‌హెచ్ ఇంకా 8 మ్యాచులు ఆడాల్సి ఉంది. ప్రస్తుతం ఖాతాలో నాలుగు పాయింట్లు ఉన్నాయి. ప్లేఆఫ్స్ చేరుకోవాలంటే కనీసం ఆరు మ్యాచుల్లో గెలవాలి. అలా జరగాలంటే కేవలం బ్యాటింగ్‌తోనే కాకుండా.. మెరుగైన బౌలింగ్ ఉంటేనే తేలికగా మారుతుంది.





## ఉత్కళ ఒడియా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒరియా ఫెస్టివల్ పత్...

రాజేంద్రనగర్, ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):ఉత్కళ ఒడియా యూత్ అసోసియేషన్ హైదరాబాద్ ఆద్వర్యంలో ప్రఖ్యాతి గాంచిన ఖాజాగూడ సరస్సు ఆదివారం హైదరాబాద్ ప్రవాసీ ఒరియా ఫెస్టివల్ పత్ ఉత్సవంలో భాగంగా పరిసర ప్రాంతాలలో నివసించే ఒరిస్సా ప్రజలందరూ ఉత్సాహ భరితంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఇస్కాన్ బృందం వారిచే మొదటగా కృష్ణ పరమాత్మ, రామలీలలు పై గాణమృతం చేశారు, ఆ తరువాత రోడ్ రంగోలి మురుజా, ఆతోంటిక్ ఒడియా క్యూసిన్, డిస్ప్లేఆర్ట్, పైకా ఆర్ట్, రానపా ఆర్ట్, టైగర్ నృత్యాలు ఆదిగా ప్రేక్షకులను అలరించారు , శంఖ నాథాలతో కూడిన నృత్యం ప్రత్యేక ఆకర్షణ నిలచి, ఓద్రా దేహం జుంబా నృత్యాలతో పాటు పిల్లల గ్లోబల్ ఆర్ట్స్ డ్రాయింగ్ కాంపిటీషన్లను ఆకర్షణగా నిలిచాయి, ఈ కార్యక్రమంలో సౌమ్య మిశ్రా ఐ.పి.ఎస్, గైనకాలజిస్ట్ డాక్టర్ అనురాధ పాండ్వా నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ములేపిన హైదరాబాద్ కుర్రాడు

- ముంబై జట్టును ఆదుకున్న మనోడు
- తిలక్ వర్మ మెరుపు హాఫ్ సెంచరీ

**స్పోర్ట్స్ బ్యూరో ఏప్రిల్ 13(ప్రజాక్షేత్రం):**



ఐపీఎల్ 2025లో పేలవ ప్రదర్శన చేస్తూ.. పాయింట్ల పట్టికలో చివరి స్థానం కోసం సీఎస్కేతో పోటీ పడుతున్న ముంబై ఇండియన్స్.. జూలు విదిల్చింది. టేబుల్ టాపర్‌గా ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో ఆ జట్టు బ్యాటర్లు సత్తా చాటారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన హార్దిక్ పాండ్యా సారథ్యంలో ముంబై ఇండియన్స్.. 205/5 స్కోరు చేసింది. ఆ జట్టు బ్యాటర్లలో హైదరబాదీ ప్లేయర్ తిలక్ వర్మ మెరుపు హాఫ్ సెంచరీతో సత్తాచాటాడు.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన లోకల్ టీమ్ కెప్టెన్ అక్షర్ పటేల్.. ముంబై ఇండియన్స్‌కు బౌలింగ్ అప్పగించాడు. అయితే ఆ జట్టు ఓపెనర్లు రోహిత్ శర్మ (12 బంతుల్లో 18 రన్స్), ర్యాన్ రికల్టన్ (25 బంతుల్లో 41 రన్స్) రాణించడంతో 4.5 ఓవర్లలో 47/0తో నిలిచింది. రోహిత్ ఔట్ అయ్యాక క్రీజులోకి వచ్చిన సూర్యకుమార్ (28 బంతుల్లో 40 రన్స్) కూడా బ్యాట్ ఝుళిపించాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన తెలుగు క్రికెటర్ తిలక్ వర్మ.. చెలరేగిపోయాడు.

3 సిక్స్‌లు, ఆరు ఫోర్ల సాయంతో తిలక్ వర్మ.. 33 బంతుల్లోనే 59 రన్స్ స్కోరు చేశాడు. చివర్లో నమన్ ధీర్.. మంచి ఫినిషింగ్ టచ్ ఇచ్చాడు. 17 బంతుల్లో 38 రన్స్ చేసి.. జట్టు స్కోరును 200 పరుగుల మార్కు దాటించాడు. దీంతో చివరకు ముంబై ఇండియన్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 205 పరుగులు స్కోరు చేసింది.

ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో విప్రజ్ నిగమ్ 2, కుల్‌దీప్ యాదవ్ 2, ముకేశ్ కుమార్ 1 వికెట్ తీశారు. కాగా ఈ టోర్నీలో ఇప్పటివరకూ ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోని జట్టు ఏదైన ఉందంటే.. అది ఢిల్లీ క్యాపిటల్స్ మాత్రమే. ఎందుకంటే ఆ జట్టు ఆడిన నాలుగు మ్యాచ్‌లలోనూ గెలుపొందింది. దీంతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. అటు ముంబై ఇండియన్స్.. ఐదింట్లో నాలుగు మ్యాచ్‌లు ఓడి.. 9వ స్థానంలో నిలిచింది.



# గుర్తులన్నీ ఏవిరో....





తెలంగాణ బ్యూరో ఏప్రిల్ 13(ప్రజా క్షేత్రం): వేసవి వచ్చిందంటే చాలు పల్లెటూర్లు పిల్లలతో కలకలలాడేవి. పల్లెల్లో ఎక్కడ చూసినా వారు ఆడుతూ కనిపించేవారు. ఉదయం నుంచి మొదలు రాత్రి అయ్యేవరకు కూడా పిల్లలతోనే సందడిగావే ఉండేవి. దీంతో వేసవి కాలమంతా పల్లెలు కోలాహలంగా అనిపించేది. కానీ, ఇప్పుడా వాతావరణం అంతగా కనిపించడంలేదు. ఎండాకాలంలో పిల్లలు గోటీల ఆటలు, చిర్రగోనె, కబడ్డీ, క్రికెట్, ఉయ్యాలాట, దుంకుడు బిల్లా, రింగ్ బాల్, ఇసుక తిన్నెల మీద ఎగిరి దుంకడాలతోపాటు ఇతర ఆటలు ఆడుతుండేవారు. ఏ చెట్టు కిందనో, లేక నీడనో చూసుకుని ఆడేవారు. ఐస్ క్రీమ్, పండ్లు, ఇతర ఆహార వస్తువులు అమ్మేవారు వస్తే పల్లెలకు రాగానే వారిని పిల్లలు చుట్టుముట్టి తమకు అవసరమైన కొనుక్కుని తింటూ ఆనందపడేవారు. వారు పల్లెంతా తిరిగి, ఆ తరువాత పల్లెను వదిలి వెళ్లేవరకు పిల్లలంతా పరుగెత్తుకుంటూ వారి వెంట వెళ్తూ ఆనందపడేవారు. అదేవిధంగా పల్లెల్లో ఏ బావిని చూసినా అక్కడ పిల్లలు ఈతలు కొడుతూ కనువిందుగా కనిపించేవి. అప్పడప్పుడు పాటలు కూడా పాడుతుండేవారు. ఇలా ఆటపాటల్లో పూర్తిగా మునిగిపోయేవారు.


ఇటు తల్లిదండ్రులతో పంట పొలాలకు వెళ్లేవారు. వీరిని కొత్త ప్రదేశాలకు తీసుకెళ్లడం, దేవాలయాలకు, చుట్టాలంటికి, విహార యాత్రలకు తీసుకెళ్లడం వంటివీ చేసేవారు. ఇళ్లలో ఉన్నప్పుడు ఇష్టాచమ్మా, కచ్చకాయలాట వంటి పలు ఆటలు ఆడేవారు. వీరితోపాటు ఇంట్లో పెద్దలు కూడా ఆడుతూ తెగ ఆనందపడేవారు. ఇలా వేసవిలో ఏ ఇల్లు చూసినా సంతోషాలతో కనిపిస్తూ ఉండేది. ఇటు చుట్టాలు కూడా పట్టణాల నుంచి తమ పిల్లలతో పల్లెటూర్లకు వచ్చేవారు. ఇలా పల్లెటూర్లు వేసవిలో పిల్లలతో కనువిందుగా కనిపించేవి. ప్రతి వేసవి పిల్లలకు ఒక మధురమైన బాల్యపు జ్ఞాపకంగా ఉండేది. వారు పెరుగుతున్న కొద్దీ ఆ జ్ఞాపకలను గుర్తుచేసుకుంటూ సంతోషించేవారు.



కానీ, పల్లెటూర్లలో ఇప్పుడు ఆ పరిస్థితులు అంతగా కనిపించడంలేదు. సాధారణ రోజుల్లో ఏ విధంగానైతే ఉంటాయో అదే విధంగా ఉంటున్నాయి. సందడి వాతావరణం అసలే లేదు. ఇందుకు కారణాలు ఏమంటే.. పిల్లలు ఆటల కంటే అధికంగా ఎలక్ట్రానిక్ వస్తువులకు అడిక్ట్ అయ్యారని చెబుతున్నారు. ఇటు తల్లిదండ్రులు కూడా ఎండ లేదా ఇతర కారణాల వల్లనో వారిని ఇంటి బయటకు పంపేందుకు ఇష్టపడడంలేదంటున్నారు. వారికి కావాల్సినవన్నీ ఇంట్లోనే ఉండేలా చూస్తున్నారని చెబుతున్నారు. ఈ వేసవి సమయంలో కాంపిటీషన్ ఎగ్జామ్స్ కో, లేదా ఇతర తదుపరి తరగతులకు సిద్ధం చేయడమో జరుగుతుందని అంటున్నారు. దీంతో పిల్లలకు అటుగా ఆసక్తి కూడా క్రమంగా తగ్గుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### ఇప్పుడు సిటీల్లోనే..

అయితే, గతంలో పల్లెటూర్లలో ఉండే ఈ సందడి ఇప్పుడు పట్టణాల్లోనే ఎక్కువగా కనిపిస్తోంది. ఏ స్విమ్మింగ్ ఫూల్ చూసినా పిల్లలతో ఆనందంగా కనిపిస్తుంది. మార్నింగ్ సమయంలో సైక్లింగ్ లేదా జాగింగ్, యోగా చేస్తున్న పిల్లలతో పార్కులు ఆహ్లాదంగా కనిపిస్తున్నాయి. క్రికెట్, షటిల్ తోపాటు ఇతర గేమ్స్ కు కూడా వెళ్తున్నారు. అదేవిధంగా కరాటే వంటివాటికి వెళ్లి నేర్చుకుంటున్నారు. పల్లెటూర్లలో ఎక్కువగా వినిపించే కర్రసాము వంటి ప్రత్యేక సాధనలను సైతం పిల్లలు వేసవిలో నేర్చుకుంటున్నారు. సాయంత్రం సమయంలో తమ పిల్లలను ఎగ్జిబీషన్లకు తీసుకెళ్తున్నారు. అప్పుడప్పుడు తీర్థ, విహార యాత్రలకు తీసుకెళ్లడం వంటివి చేస్తున్నారు. ఇలా సిటీలో పిల్లలు వేసవిని తెగ ఎంజాయ్ చేస్తున్నారు.















# మహోన్నత త్యాగశీలి
# అంబేద్కర్





అంధకార చీకట్లను తరమడానికి అక్షర యుద్ధం చేసి... వెలివాడలకు ఆయన వెలుగై నిలిచిండు... అంటరాని బతుకులకు ఆత్మగౌరవాన్ని తెచ్చిండు. బడి నుండి బయటకు నెట్టేస్తే చదువు మీకు అక్కర్లేదంటూ.. అవమానిస్తే.. వీధి దీపపు వెలుతురులో అక్షరాలు దిద్ది.. మన బతుకులకు పూలబాట పరిచిండు.. అవమానాలు, త్యాగాల పునాది మీద .. సమసమాజాన్ని స్థాపించిన బోదిసత్వ అతను. కాలం కంటే వేగంగా పరిగెత్తి.. విశ్వజ్ఞానిగా నిలిచాడు.. లోపాన్ని ఎత్తి చూపడం.. ప్రశ్నించడం.. ఒప్పించడం.. వాటికి పరిష్కారాలు చూపడం.. ఎక్కడ హింసకు తావులేని ఆయన ఆయుధాలు.. ఈ ప్రకృతైనా కాసేపు విశ్రాంతి తీసుకుందేమో కానీ.. ఆయన విశ్రాంతి ఎరుగలే.. కాలానికే విసుగువచ్చేలా ఆయన శోధనతో.. సమానత్వం కోసం.. సాంఘీక అసమానతలు రూపుమాపడానికి అక్షర యుద్ధం చేసి.. ఆధునిక బుద్ధుడిగా నిలిచిన మహాశయా.. నీ మహోన్నత త్యాగమే నేటి ఈ మా స్వేచ్ఛతో కూడిన జీవితం. విధి ఇంతే అంటూ మా బతుకులను ఆపితే.. ఆ విధికే విధానాలు రాసి.. మా తలరాతలను మార్చిన.. త్యాగధనుడా. మీకేవి మా వినమ్ర నివాళులు. ఈ విశ్వం ఉన్నంత వరకూ మీరు మా మదిలో సజీవ సాక్ష్యమే... బోధిసత్వ అంబేద్కర్.. మీ ఆశయాల సాధన కోసం జ్ఞానానికి పదును పెడుతూ నిబద్ధతతో కూడిన ప్రశ్నించే తత్వాన్ని నింపుకొని.. ముందుకు సాగుతాం.

బడిలో నుంచి గెంటేసినా... చిన్నతనం నుంచే ఊరి అవతలికి నెట్టిన .. అవమాన, చీత్కారాలకు గురైనా వాటిని కసిగా మలుచుకొని అసమానతలు లేని సమాజం కోసం ..కృషి చేసి బారతదేశానికి ఆయన వెలుగు అయ్యాడు. వీది దీపపు వెలుగు కింద చదువుకున్న ఆయన నేడు భారతదేశానికి అత్యున్నతమైన రాజ్యాంగాన్ని అందించి... ప్రతీ ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపిన త్యాగశీలి. తల్లి కడుపులో ఉన్న పసి బిడ్డ నుంచి పండు ముసలి వరకు అందరికి సమానమైన హక్కులు కల్పించడానికి తన సర్వస్వం దారబోసిన మహోన్నతమూర్తి అంబేద్కర్.

మహారాష్ట్రలోని సతారా జిల్లా అంబవాడ గ్రామంలో అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న రాంజీభీమాబాయి దంపతులకు పద్నాలుగవ సంతా నంగా జన్మించాడు. చిన్నతనం నుంచే కుల వివక్షకు గురై బడినుంచి గెంటి వేయబడ్డారు. బడిబయట, వీధి దీపాల కింద కూర్చొని నేడు అక్షరాలతో బడుగు, బలహీన వర్గాలకు ఆత్మగౌరవాన్ని తీసుకురావడానికి తన జీవిత మంతా పోరాటం చేసిన మహోన్నత విశ్వ మేధావి. తన జీవితమంతా అక్షరాలకు ధార పోసి అణగారిన వర్గాల్లో వెలుగులు నింపడానికి ఆయన రాజ్యాంగం రాయడానికి చేసిన కృషి, త్యాగం చరిత్రలో మరెవరు చేయని సాక్ష్యానికి నిదర్శనం. అణగారిన వర్గాలకు ఆత్మగౌరవమై నిలిచిన త్యాగ మూర్తి అంబేద్కర్ జయంతి నేడు.

పుట్టుక అనేది మనిషి అవకాశాలను, గౌరవాన్ని అస్తిత్వాన్ని అడ్డుకో కూడదు అని స్వేచ్ఛ, సమానత్వం, సోదరత్వం ప్రతి భారతీయుని ప్రాథ మిక హక్కు కావాలన్నారు. బిడ్డ చనిపోయాడు తెల్ల గుడ్డ కొనుక్కురండి. కప్పడానికి అన్నారెవరో... ఆ ఇంట్లో నాలుగు గింజలు బియ్యం లేవు.. ఇక తెల్లగుడ్డ ఎక్కడి నుంచి తెస్తారు వెంటనే ఆ తల్లి చీర సగం చించి ఇచ్చింది. ఆ గుడ్డ కప్పి బిడ్డ శవాన్ని స్మశానానికి తీసుకెళ్లారు అలా మట్టిలో కలిసిపోయిన బిడ్డలు ఒకరు కాదు ఇద్దరు కాదు నలుగురు. కటిక పేదరికంతో కన్నబిడ్డలను పోగొట్టుకున్న వ్యక్తి మరెవరో కాదు అంబేద్కర్. దేశంలోని దళిత జనావళి ఆత్మగౌరవంతో బతికేందుకు సర్వస్వం త్యాగం చేసిన అంబేద్కర్ ఆయన రెండో కొడుకు గంగాధర్ మరణించినప్పటి సందర్భం.. ఒక బిడ్డ చనిపోతే కప్పేందుకు తెల్ల గుడ్డ కూడా లేదు దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించాను. ప్రభుత్వ ఉద్యోగమో, ప్రైవేటు ఉద్యోగమో చేయకూడదా అని భావించాను. కానీ ఒకవేళ ఉద్యోగం చేసినట్లయితే అంటరాని వారి పరిస్థితి ఏమౌతుంది? నా బిడ్డ గంగాధర్ కంటే తీవ్ర అనా రోగ్యం బారిన పడతారని అంబేద్కర్ 1943 డిసెంబర్ 12న పృథ్వీరాజ్ రోడ్డులో ఆవేదన చెందారు. ఆయన విద్యాభ్యాసం పూర్తయినా, ఎటు వంటి హోదా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ఈ భూగోళం ఒక సృష్టి అయితే దానిపై జీవిస్తున్న మానవుడు ఆ సృష్టిలో అత్యుత్తమ భాగం. మనుషుల మధ్య విభజనలు చెల్లవు. రెండు గ్లాసుల పద్ధతి చెల్లదు. చంకలో చెప్పులు చెల్లవు. మోకాలు దాటని పంచెలు చెల్లవు. భావి భారతంలో కొందరికే హక్కులు చెల్లవు. గుడిలో, బడిలోనో ఎంట్రీ బోర్డులు చెల్లవు. మహిళలపై ఆంక్షలు చెల్లవు. ఇలా చెల్లని వాటికి అన్నింటికీ చెల్లు చిట్టి రాసిన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితమంతా బతుకు మీదే పోరాటం. దళిత అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన త్యాగం ఈ విశ్వం ఉన్నంత వరకు చెరపని అధ్యాయం. ఆయన సర్వస్వం త్యాగం వల్లే నేటి ఈ బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవ హక్కులతో కూడిన స్వేచ్ఛా బతుకులు.



భాగ్యనగరం హైదరాబాద్ తోనూ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఎంతో అనుబంధం ఉంది హైదరాబాద్‌లో జరిగే అనేక సభలకు హాజర య్యేందుకు వచ్చేవారు. 1952లో అంబేద్కర్ కు ఉస్మానియా యూనివ ర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించింది అప్పటి చిట్టచివరి నిజాం అయినా మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ అంబేద్కర్ ను హైదరాబాద్ కు చీఫ్ జస్టిస్ గా ఉండాలని కోరినాడు. అయినా అంబేద్కర్ తిరస్కరించారు. అలాగే కేంద్రంలో హిందూ కోడ్ బిల్లు ప్రవేశపెట్టక పోవడాన్ని నిరసిస్తూ తన న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు.

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం దళితులకే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్క వ్యక్తికి హక్కులు ప్రసాదించిన త్యాగమూర్తి. ఆయ నను స్మరించుకోవడంతోపాటు తన ఆశయ సాధనలో భారతదేశ సమాజ మంతా పయనించగలిగినప్పుడే ఆయన కన్న కలలు నెరవేరుతాయి. ఆ దిశగా దళిత, బడుగు బలహీన వర్గాలు చైతన్యంతో ముందుకు కదలాల్సిన ఆవశ్యకత ఉంది.

నేను నా జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకోలేక పోయాను. నా ప్రజల్ని పాలక వర్గంగా చూడాలని అనుకున్నాను. వాళ్లు ఇతర కులాల ప్రజలతో సమాన ప్రాతిపదికన రాజకీయ అధికారాన్ని పంచుకోవాలని అనుకున్నాను... నేనేదైతే సాధించగలిగానో .. దాన్ని కొందరు విద్యాధికులు మాత్రమే అనుభవించగలిగారు. వాళ్లు తమ మోసపూరితమైన ఆచరణ ద్వారా ఉత్త పనికిమాలిన సరుకని రుజువు చేసుకున్నారు. వాళ్లకి తమ అణగారిన సోదరుల పట్ల ఎటువంటి సానుభూతీ లేదు. వాళ్లు నా అంచనాల్ని మించిపోయారు. వాళ్లు తమకోసమే బతుకుతారు. తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసమే బతుకుతారు. వాళ్లలో ఒక్క మనిషి కూడా సామాజిక కార్యక్రమం చేసేందుకు సిద్ధం కాదు. వాళ్లు వినాశకరమైన పథంలో సాగిపోతున్నారు. నేను ఇప్పుడు నా దృష్టిని నిరక్షరాస్యులైన గ్రామీణ జనబాహుళ్యం వైపు మళ్లించాలనుకుంటున్నాను. వాళ్లు ఇంకా కష్టాల కడలిలోనే వున్నారు. ఆర్థికంగా వాళ్ల పరిస్థితి ఏమీ మారలేదు.

.దళితుల్లో విద్యావంతులు, ఉన్నత విద్యావంతులూ అయిన వర్గం నన్ను వంచించారు. విద్యని సముపార్జించిన తర్వాత, ఉన్నతవిద్యని సాధించిన తర్వాత.. వాళ్లు అణగారిన తమ సోదరులకి సేవ చేస్తారని నేను ఆశించాను. కానీ తమ పొట్టని నింపుకోవడానికి మాత్రమే తపన పడే ఈ గుమాస్తాల గుంపుని ఇక్కడ చూసి.. నేను నిర్ఘాంతపోయాను. అంటూ అంబేద్కర్ ఆవేదన పడిన ఘటనలు ఉన్నాయి. అంబేద్కర్ ఆశయాల వారసులుగా యువత ఆయన ఆశయాలను లక్ష్యంగా మలుచుకొని ముందుకు సాగాలి.

**సంపత్ గడ్డం..**
**కామారెడ్డి జిల్లా**
**7893303516**



# సారంగపాణి జాతకం బాగులేనట్టుందిగా..!

## కొత్తగా మరో విడుదల తేదీ ప్రకటన

సారంగపాణి జాతకం మూవీ.. ప్రముఖ దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి.. బలగం, కోర్టు సినిమాలతో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు ప్రియదర్శి కాంబోలో ఒక సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ఇప్పటికే పలుమార్లు వాయిదా పడింది. ఏప్రిల్ 18న విడుదల కాబోతున్నట్లు ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విడుదల తేదీని కూడా వాయిదా వేసింది టీమ్. దీంతో కొత్తగా మరో విడుదల తేదీని ప్రకటించింది. ఈ మూవీని ఏప్రిల్ 25 తేదీన విడుదల చేయనున్నట్లు తాజాగా ప్రకటించింది. అనంతరం కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ సినిమాను శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తుండగా.. రూప కొడువాయూర్ కథానాయికగా నటిస్తుంది. వి.కె. నరేష్. తనికెళ్ళ భరణి, వెన్నెల కిశోర్, అవసరాల శ్రీనివాస్, వైవా హర్ష, శివన్నారాయణ, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, హర్షిణి, రూపలక్ష్మి, కె.యల్. కె. మణితోపాటు పలువురు ఈ సినిమాలో నటిస్తున్నారు.



# రామ రామ సాంగ్ రిలీజ్

## కర్మాన్‌ఘాట్‌కు విశ్వంభర దర్శకుడు


ప్రధాన పాత్రలో మెగాస్టార్ చిరంజీవి, హీరోయిన్ త్రిష కథానాయికగా నటిస్తున్న విశ్వంభర చిత్రం డైరెక్టర్ వశిష్ట హైదరాబాద్ కర్మాన్‌ఘాట్‌లో ఉన్న ఆంజనేయస్వామిని దర్శించుకున్నాడు. శనివారం ఉదయం కర్మాన్‌ఘాట్ ఆలయంకు వెళ్లిన వశిష్టతో పాటు చిత్రబృందానికి ఆలయ అధికారులు స్వాగతం పలికి సినిమా పెద్ద హిట్టు అవ్వాలని కోరుకున్నారు. నేడు హనుమాన్ జయంతి సందర్భంగా ఫస్ట్ సింగిల్ రామ రామ అనే పాటను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన వీడియోను చిత్రబృందం తాజాగా పంచుకుంది. ఇవి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.





# ఇక మాస్ జాతర

రవితేజ హీరోగా, శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోన్న చిత్రం మాస్ జాతర. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మొదటి పాట ప్రొమోను విడుదల చేశారు. తు మేరా లవర్ అంటూ సాగుతున్న ఈ పాటలో రవితేజ తన స్టెప్పులతో అదరగొట్టేశారు. ఈ ప్రొమో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా, సూర్య దేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా ద్వారా భాను భోగవరపు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. చాలా మంది సీనియర్ నటీనటులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# సదాను ఓదారుస్తున్న నెటిజన్స్

## ఎమోషనలవుతూ పోస్ట్ పెట్టిన నటి

ప్రముఖ నటి సదా తాజాగా సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది. ఇప్పుడా పోస్ట్ నెట్టింటా వైరల్ అవుతుంది. అయితే ఈ అమ్మడు ఓ పెట్‌ని తన సొంత ప్రాణంగా చూసుకుంటుంది. ఇప్పుడు ఆ పెట్ డాగ్ లైలా మరణించడంతో చాలా ఎమోషనల్‌గా తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టింది సదా. తన పెట్‌పై పూలు ఉంచి ఆర్‌ఐపీ లైలా అంటూ పోస్ట్ పెట్టింది. ఈ పోస్ట్ ను చూసిన నెటిజన్స్ సదాకి ధైర్యం చెబుతున్నారు. ఇదిలా ఉంటే.. కొద్ది రోజుల క్రితం రష్మీ పెట్ డాగ్ కూడా ఇలానే చనిపోతే ఆమె కూడా చాలా ఎమోషనల్‌గా సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది. ఇక సదా విషయానికి వస్తే.. చాలా కాలం పాటు సదా స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. డ్యాన్స్ షో కి జడ్జ్ గా వ్యవహరిస్తూ అందరినీ ఎంటర్ టైన్ చేసిన విషయం తెలిసిందే.



# ఆ హీరోతో నటించాలనేది నా కోరిక

రౌడీ హీరో విజయ్ దేవరకొండ నటించిన 'అర్జున్ రెడ్డి' మూవీ ఎంత పెద్ద విజయం సాధించిందో చెప్పక్కర్లేదు. ఈ చిత్రం ద్వారా షాలినీ పాండే హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. తొలి చిత్రంతోనే షాలిని మంచి గుర్తింపు పొందింది. తన అందం, అమాయకత్వం, సహజమైన నటనతో తెలుగు ప్రేక్షకులో, ముఖ్యంగా యూత్‌లో మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. దీంతో ఆమె స్టార్ హీరోయిన్ అవుతుందని అందరూ భావించారు. అయితే ఆ తర్వాత ఆమె చేసిన సినిమాలు పెద్దగా హిట్ కాకపోవడంతో రేస్ లో ఆమె వెనుకబడిపోయింది. దీంతో ప్రజంట్ హిందీ, తమిళ భాషలో సినిమా, సిరీస్‌లో నటిస్తూ అక్కడ తన టాలెంట్‌ను నిరూపించుకునే ప్రయత్నం చేస్తోంది. తాజాగా తనకు ఏ హీరోతో నటించాలని ఉందో షాలినీ పాండే ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ తో కలిసి నటించాలనేది తన కోరిక అని షాలినీ పాండే చెప్పింది. అతని కళ్లలో ఒక ప్రత్యేకమైన ఆకర్షణ ఉంటుందని, నటనలో ఒక మాయ ఉంటుందని తెలిపింది. రణబీర్ తో కలిసి ఒక్క రోజైనా పని చేయాలనేది తన కోరిక అని చెప్పింది. ప్రతి సినిమాలో రణబీర్ నటనలో మార్పు కనిపిస్తుందని కితాబునిచ్చింది.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR.
Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330